శాంతి సామరస్యానికి ప్రతీక రంజాన్


ఎల్లారెడ్డిలో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు


జంగంపల్లిలో..


గాంధారిలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


జుక్కల్‌లో ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు


మహమ్మద్ నగర్‌లో.. మాజీ ఎమ్మెల్యే సింధే, జెడ్పీ మాజీ చైర్మన్ రాజు

జిల్లాలో రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్దకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత బోధకులు పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని చెప్పారు. ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత ఏనుగు రవీందర్ రెడ్డి, జుక్కల్‌లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే, తదితర ప్రముఖులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. – సాక్షి నెట్‌వర్క్


ఆలింగనం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి


భిక్కనూరు: షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు


భిక్కనూరులో..


ఎల్లారెడ్డిలో..


తాడ్వాయిలో..


రాజంపేటలో..


రామారెడ్డి: కాంగ్రెస్ నేత శిలాసాగర్‌కు సన్మానం


దోమకొండలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న వివిధ పార్టీల నాయకులు


బాన్సువాడలో..



లింగంపేటలో..


నస్రుల్లాబాద్‌లో..


బోర్లంలో..


పిట్లం ఈద్గా వద్ద.. మజీద్ కమిటీ సభ్యులు


దేవునిపల్లి మదీనా ఈద్గా వద్ద వేడుకల్లో చిన్నారులు


మాచారెడ్డిలో ఈద్గా వద్ద..


పిట్లంలో.. చిన్నారులు


పెద్దకొడప్‌గల్: ఆలింగనం చేసుకుంటున్న హిందూ ముస్లిం యువకులు


ప్రార్థన చేస్తున్న బాలుడు


కామారెడ్డిటౌన్ గొల్లవాడ వద్ద..


కాంగ్రెస్ నేత నయీంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కౌన్సిలర్లు

క్లుప్తంగా

రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



సదాశివనగర్/కామారెడ్డి అర్బన్(ఎల్లారెడ్డి): ధర్మారావ్‌పేట్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కృష్ణాకర్ రావు గురువారం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెంగీతో బాధపడుతున్న బొప్పాజీవాడి గ్రామానికి చెందిన లక్ష్మీబాయికి ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో బాధిత కుటుంబీకులు ఆయనకు సమాచారం ఇవ్వడంతో రక్తదానం చేశాడు. ఇప్పటి వరకు 28సార్లు రక్తాన్ని దానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. జిల్లా రక్తదాతల సేవా సమితి ప్రతినిధులు వడ్ల సురేశ్, శ్రీధర్, శివకుమార్, చంద్రశేఖర్, లింగంలు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం



తాడ్వాయి(ఎల్లారెడ్డి): కాలోజీవాడిలో గురువారం బోరుబావిని వేయించారు. గ్రామంలో తాగు నీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో బోరును వేయించారు. బోరును వేయించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 57 వేల విరాళం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి దాతలు వడ్ల లోహిత వెంకటరమణ(విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేవునిపల్లి) రూ.15,116, లద్దూరి హేమలత రూ.21,116, నీలం లక్ష్మీ నర్సవ్వ రూ.10,116, మీసాల మహేశ్వరి రూ.11,116 చొప్పున మొత్తం రూ.57, 464 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వీడీసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. విరాళాలు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు మార్కంటి స్వామి, ఉపాధ్యక్షుడు బోజన్నగారి రాజు పాటిల్, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్, కోశాధికారి గుడెల్లి గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా

కామారెడ్డి టౌన్: బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు గొట్టిముక్కుల నారాగౌడ్ గురువారం ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్‌కు రాజీనామా లేఖను అందజేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీకి రాజీనామా చేస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడి నియామకం



కామారెడ్డి అర్బన్: బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా తమ్మడి స్వామి నియమితులయ్యారు. ఈ విషయాన్ని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు బట్టెంకి బాల్‌రాజు తెలిపారు. గురువారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పార్టీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ప్రకటించినట్టు పేర్కొన్నారు. తమ్మడి స్వామి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో పార్టీని ముందుకు తీసుకుపోతారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల్‌రాజు అన్నారు.

నేడు గాంధారిలో బీజేపీ కార్యకర్తల సమావేశం

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో గల హరాశే గార్డెన్స్‌లో శుక్రవారం ఐదు మండలాలకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నాయకుడు తానాజీరావు గురువారం తెలిపారు. గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, రామారెడ్డి, రాజంపేట్ మండలాల కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు లింగంపల్లి స్టేజీ నుంచి గుడిమెట్, మాధవపల్లి, గాంధారి, శివాజీ చౌక్ నుంచి హరాశే గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

సామాజిక సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంటరానితనం రూపుమాపడానికి, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణ కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. దిగువ కులాలకు సమాన హక్కులు పొందడానికి ఆయన సత్య శోధక్ సమాజ్ అనే సంఘాన్ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి పాటు పడ్డారని కొనియాడారు. ప్రస్తుత తరం యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఎల్లారెడ్డి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్


జిల్లా కేంద్రంలో.. టీఎన్‌జీవోస్ జిల్లా ప్రతినిధులు


మాచారెడ్డిలో.. దళిత సంఘాల నేతలు


పిట్లంలో.. బీసీ సంఘం సభ్యులు, నాయకులు


బాన్సువాడలో.. బీసీ విద్యార్థి సంఘం నేతలు


నస్రుల్లాబాద్‌లో.. బీజేపీ నాయకులు


జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో..



మున్సిపల్ కార్యాలయం వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

కొమలంచలో కుస్తీ పోటీలు



నిజాంసాగర్(జుక్కల్): నల్లమపోచమ్మ ఉత్సవాల్లో భాగంగా మహమ్మద్‌నగర్ మండలంలోని కొమలంచలో గురువారం నిర్వహించిన మల్లయోధుల కుస్తీ పోరు హోరాహోరీగా సాగింది. చుట్టు పక్కల మండలాలతో పాటు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన మల్లయోధులు తరలిరావడంతో పోరు రసవత్తరంగా సాగింది. గెలుపొందిన వారికి నిర్వాహకులు నగదును బహుమానంగా అందజేశారు. గ్రామ పెద్దలు సాదుల సత్యనారాయణ, గంగారెడ్డి, నాగభూషణం గౌడ్, జనార్దన్ రెడ్డి, పోతాగౌడ్, నారాయణ, సంతోష్ తదితరులున్నారు.

కాకతీయ నగర్ టీచర్స్ సిండికేట్ ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి కాకతీయనగర్ టీచర్స్ సిండికేట్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బస్వరాజ్, అధ్యక్షుడిగా మార బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.భాస్కర్‌రెడ్డి, సీహెచ్.వెంకట్, ఆర్.బ్రహ్మం, వి.రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆర్.గణేశ్, కోశాధికారిగా ఎస్.రాములు, సంయుక్త కార్యదర్శులుగా ఎం.దేవేందర్, ఆర్.రాజ్ కుమార్, జే.శివశంకర్, జి.మల్లేష్ యాదవ్, సహేందర్, సాంస్కృతిక కార్యదర్శులుగా టి.నర్సింహారెడ్డి, కే.హీరాలాల్, కార్యవర్గసభ్యులుగా ఎం.లింగం, ఆర్.నాగరాజు, పి.శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

తాడ్వాయికి ఎమ్మెల్యే రాక

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ శుక్రవారం రానున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని మా గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు జరిగే తాడ్వాయి మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.

సమాచారం..

రాజంపేటకు మదన్‌మోహన్ రాక

రాజంపేట: ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం బస్వన్నపల్లిలోని రెడ్డి సంఘ భవనంలో నిర్వహించే మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు విచ్చేస్తున్నట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి గురువారం తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్): సమాజ సేవ కార్యక్రమాల్లో యువత ముందుండాలని, సమాజ సేవ చేస్తే యువతకు ముమ్ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం జుక్కల్ మండల కేంద్రంలో యువకులు మారుతి, విఠల్, సాయికర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత చేతుల్లో దేశ భవిష్యత్తు ఉందని సేవ కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా యువకులు ముందుకు వచ్చి వారికి కొండంత అండగా నిలవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అస్పత్‌వార్ వినోద్, రమేశ్ దేశాయ్, దేవిదాస్, లక్ష్మణ్, తుకారాం, ఖండేరావ్, సాయినాథ్, కృష్ణ తదితరులున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూదన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి: కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899